Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 176 పేజీలు 8 వెల : 5 ఆదివారం 04 జనవరి 2026








## సిఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

పెట్టుబడుల్లో ఎపికి అగ్రస్థానంపై ఆనందం

హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య

- 2లో



## ప్రకృథి వ్యవసాయం చేసే రైతులకు బాసట

అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్

- 2లో



# తెలుగు భాష వల్ల మనకు గుర్తింపు

**జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా**

గుంటూరు: తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మనిషికి పుట్టుకతోనే మాతఅబంధం, భాషాబంధం ఏర్పడతాయన్నారు. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది అని తెలిపారు. మనందరం భాష వల్ల బంధువులం అని అన్నారు. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి అని చెప్పారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో ద జరగాలి అని కోరారు.



# పెట్టుబడుల ఊపు

## కొత్త సంవత్సరానికి బలం

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి

## బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల

# జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

**కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు.**



హైదరాబాద్: బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల్లకు

మిగతా 2లో

## ఆనాడు విపక్షంలో అన్నదేమిా..

# ఇప్పుడు చేస్తున్నదేమిటి



**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా**

**నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు**

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు



- 2లో

## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు

డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు

## అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

సిఎం రేవంత్ తీరు అధ్వాన్నం

అందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదు

మాజీమంత్రి వేములు ప్రశాంత్ రెడ్డి



- 2లో



- 2లో

## అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని

దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్

## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత



- 2లో

# బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపిడీ



అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# అడ్డగోలుగా హైదరాబాద్ విభజన



హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడతామని తెలిపారు.అసెంబ్లీలో కూడా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడడం ప్రతిపక్ష పార్టీ పని అని.. కానీ ప్రతిపక్ష పార్టీని స్పీకర్ నిలువరిస్తున్నారని అన్నారు. గంటన్నర పాటు రేవంత్ రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్న స్పీకర్ అడ్డు చెప్పలేదని మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతనలేదని విమర్శించారు. అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెబుతూనే? అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

హైదరాబాద్: మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం

కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఽఒఖీ 8, నాలుగు బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు.



# కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

జగిత్యాల: కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది‘ అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృథి వ్యవసాయం చేసే రైతులకు బాసట

**అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్**



విజయవాడ: ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌ఫుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## సిఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

అమరావతి పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ? అఓఎఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ -డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.?

## అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

హైదరాబాద్: అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని చెబుతూనే.. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎట్లా ఖర్చు చేస్తారని హరీశ్‌రావు అడిగారని.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర పాటు మా సభ్యులపై అసభ్యంగా మాట్లాడటం దారుణమని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్ అడ్డు చెప్పకుండా.. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకుండా చేయడం అన్యాయమని అన్నారు. ప్రతిపక్షానికి కనీసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి తప్పులను ఎత్తిచూపేందుకు మైక్ ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్వయంగా స్పీకర్ చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మాకు మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడేందుకు కనీసం అవకాశం కల్పించడం లేదని.. అందుకే బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో శాసనసభలో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు.

# పులులతోనే అడవులకు మనుగడ !



పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

## బివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక మరియు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**



నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం 8వ వార్డుకు చెందిన యువకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక మరియు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి యువత నుంచి పెరుగుతున్న మద్దతుకు ఇది నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.

## సావిత్రిబాయి పూలే 195 జయంతిని ఘనంగా నిర్వహించిన రాయలసీమ మహిళ సంఘ్ రాయలసీమ శకుంతల..

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




కర్నూలు జనవరి 3 పట్టణంలో బీసీ భవన్ నందు మరియు బిర్లా గేట్ సర్కిల్ లోజాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. అశోక్ నగర్ లో గల పట్టణ నిరాశ్రయులయ వసతి గృహం నందు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర లో జన్మించింది సావిత్రిబాయిపూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహనీయురాలు జ్యోతిరావు పూలే ఖుషి పట్ల ఏర్పడిన జ్వాల నే లినిశ్శబ్ద విప్లవం సావిత్రిబాయి అని వారు అన్నారు. అంతేగాక సావిత్రిబాయిపూలే శూద్ర అతిశూద్ర బాల బాలికల విద్యకు సర్వం త్యాగం చేసిన మహనీయురాలు, స్త్రీలు బాల్య వివాహాలు మరియు సతీసహగమనం ఆ రోజుల్లో ఎక్కువగా ఉండేవి వాటిని రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గమని కొనియాడారు భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమెను ప్రకటించడం జరిగింది 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వారు తెలిపారు. మహిళా ఉద్యమ మహోన్నత స్త్రీ మూర్తి సావిత్రి బాయిపూలే అని వారు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఈ రోజులు ఉపాధ్యాయుని దినోత్సవంగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వహకురాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నాయకురాలు వివిధ కుల సంఘాల నాయకులు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు నిరాశ్రయ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## టిటిడి ఆధ్వర్యంలో కొండగట్టులో అభివృద్ధి పనులు - టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జనవరి 03.**



తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. కొండగట్టులో ఆలయ అభివృద్ధి పనులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ, కొండగట్టులో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ టిటిడిని కోరడంతో, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. తదుపరి టిటిడి బోర్డు సమావేశంలో ఆలయ అభివృద్ధి పనులకు రూ. 35.19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం టిటిడి నిధులతో 96 గదులతో కూడిన ధర్మశాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కొండగట్టు ఆలయ అభివృద్ధి పనులకు రూ. 35.19 కోట్లు కేటాయించిన టిటిడి పాలక మండలి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడును కోరామని, సీఎం చంద్రబాబు సూచనలతో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడంపై అభినందనలు తెలియజేశారు. అంతకుముందు కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు చేరుకోగానే తెలంగాణ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్, అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందించారు.

## టిటిడికి రూ.3 కోట్లు విరాళం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జనవరి 03.**



టిటిడికి చెందిన పలు ట్రస్ట్ లకు రూ.3 కోట్లు విరాళాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పిఎంఎస్ ప్రసాద్ అందించారు. ఈ మేరకు రూ.3 కోట్ల విరాళం డిడిని శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు దాత అందజేశారు. టిటిడిలోని పలు ట్రస్ట్ లకు రూ.3 కోట్లు విరాళం అందించడంపై దాతను టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అభినందించారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశము

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 3వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్లి లిహాజరై మాట్లాడుతు
భారత్ దేశంలో ని అన్ని రాష్ట్ర లలో కేంద్రం పాలిత ప్రాంత లలోఉన్న బంజారా లంబాడీ జాతి ప్రజలు లిఏదో ఒక రాష్ట్రం నండిప్రతిరోజు శ్రీశైలం దర్శనానికి మొక్కులు తీర్చుకోవడానికి మా బంజారా లంబాడి ప్రజలు వస్తూ ఉంటారని ముఖ్యంగా వీరికి తెలుగు భాష రాకపోవడం వలన ఇక్కడికి వచ్చే లంబాడి భక్తులు వాళ్లు విశ్రాంతి తీసుకొనుటకు కావలసిన సత్రంల విషయాలైతేనేమి దర్శన విషయాలైతేనేమి తెలుసుకోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్న సంగతి పాలకులకు తెలియదని మేము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు మా ప్రజల అవసరాల నిమిత్తం పాలకులకు శ్రీశైలం దేవస్థానం నందు బంజారాల విశ్రాంతిభవనం సత్రము నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం గత మూడు దశాబ్దాలుగా చెబుతూ వస్తుందని
ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం బంజారాల లంబాడి ప్రజలపరిస్థితిని అర్థం చేసుకొని మా వారి కోసం రాష్ట్ర ప్రభుత్వ గిరిజనుల నిధుల నుండి బంజారా సత్రంను నిర్మించి బంజారాలకు విశ్రాంతి భవనము ఏర్పాటు చేస్తారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులనిర్ణయం మేరకు చెంచులకు మాత్రమే నెలకు ఒకసారి ఉచిత స్పర్శ దర్శనం ఇవ్వడం మేము వారికి ధన్యవాదాలు చెబుతున్నా ఇలాగే శ్రీశైలంతండాలో ఉన్నటువంటి లంబాడి గిరిజన ప్రజలను కూడా ప్రత్యేక ఉచిత స్పర్శ దర్శనం ఇవ్వవలసిందిగా శ్రీశైలం పాలకమండలి బోర్డు వారికి అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాం అన్నరు పూర్వం నుండి శ్రీశైలం దేవస్థానం నమ్ముకొని ఉన్నటువంటి కుటుంబాలకు దేవస్థానము తరఫున లంబాడీల ఉపాది. బ్రతుకుతెరువు కొరకు దేవస్థానం పరిసర ప్రాంతాల్లోచిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం నూతనంగ నంద్యాల జిల్లా అధ్యక్షులుగా హనుమా నాయక్ లిను
ఎన్నుకోవడం జరిగిందని .. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.... శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సక్రు నాయక్ ఉపాధ్యక్షులు సురేందర్ నాయక్ మరియు శ్రీశైలం మండలం అధ్యక్షులు భీముడు నాయక్ నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ నాయక్ %శ్రీ%

## తుమ్మలూరు గ్రామంలో రాజముద్రతో నూతన పట్ట దారు పాస్ బుక్కులుపంపిణీ చేసిన



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 3 :**

నందికొట్కూర్ నియోజకవర్గం పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో, గ్రామ 2వ సచివాలయము నందు నిర్వహించిన రాజముద్రతో నూతన పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి రైతులకు పాసుబుక్కులను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వైసీపీ హయాంలో జగన్ బొమ్మతో భూమి హక్కు పత్రాలు, సర్వే రాళ్ళు ఉండటం... రీ సర్వే కూడా తప్పుల తడకగా ఉండటంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. తాము అధికారంలోకి వస్తే రీసర్వే తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీని ఇప్పుడు నెరవేర్చుతున్నారు అన్నారు..రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరాలన్నదే మా నిరంతర కృషి అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రామకృష్ణ, ఏసేపు, ఇబ్రహీం, అలిసాహెబ్, వెంకటస్వామి, మండల నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 3వ తేదీన నంద్యాల పట్టణం లో19వ వార్డ్ నందుగల పొన్నాపురం నందు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా జరుపుకున్న పొన్నాపురం బుడబుక్కల కాలనీ ప్రజలు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు రాలు శ్రీమతి జిల్లెల శ్రీదేవి రాష్ట్ర బి. సి. సంక్షేమ సంగంఉ పాధ్యక్షుడు జిల్లెల శ్రీరాములు నంద్యాలజిల్లా బి సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వై.వేణుగోపాల్ నాయుడు. సేవస్థంబ్.రాష్ట్ర కార్యదర్శి . కె.సత్యం.నంద్యాల . బి . సి సంఘం అధ్యక్షుడు గోవిందరాజులు. కార్యదర్శి .నాగేశ్వర్ రావు.మరియు. బి. సి.సంఘం మహిళా అధ్యక్షురాలు వై.శ్రీదేవి.కార్యదర్శి . గణ ఆచారి .సుజాత. లెక్కే.సరస్వతి.మస్తానమ్మ చైతన్య .రమాదేవి. రాధ సుంకమ్మ విధీ ప్రజలు విరివిగా పాల్గొని జయంతి నిగనంగా జరుపుకొన్నారు ఈ సందర్భముగా వక్తలు మాట్లాడుతూ.సమాజంలో అణగారినా కులాలకొరకు 18వ శతాబ్దంలోబడి ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు చదువులతల్లి శ్రీమతి సావిత్రిభైపులేగారు బడుగుబలహినవర్గలకోరకు తన జీవితాన్ని ప్రాణాన్ని పణంగా పెట్టిన దీ రామహిళ బర్తాదుగుజడలో నడిచి మహిళలకొరకు స్కూల్ ఏర్పాటుచేసి విధ్య అందించిన గొప్పమహిళ అలాంటి మహిళ విగ్రహం ను ప్రభుత్వం ఏర్పాటుచేయాలి అని అందురు కోరుకున్నారుబుడబుక్కవారికి ఇంటి స్థలాలు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలి అని కోరుతూ విజ్ఞప్తి చేశారు ఈ క్యాక్రమము వై.వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో జరిగినది అందరికిదన్యవాధములు

## మంత్రి కె.అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 3 :**



కర్నూలు పట్టణమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కె. అచ్చంనాయుడు కర్నూలు పట్టణమునకు విచ్చేసిన సందర్భంగా కర్నూలు అతిథి గృహములో మంత్రిని ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని మర్యాదపూర్వకంగా పూల బొకేలతో కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు,జిల్లా ఉన్నతాధికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ బహిరంగ సభ

**అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు.పిడి వెంకట రమణయ్య.**



**మద్దికేర: ఉత్తేజిత న్యూస్:**

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకటరమణయ్య హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన మద్దికేర లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభ పత్తికొండ క్లస్టర్ ఏపీడి లక్ష్మన్న ఆధ్వర్యంలో ఏపీవో నర్సిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పి కాంతయ్య బృందం సభ్యులు గ్రామాలలో సేకరించిన,పరిశీలించిన వివిధ అంశాలను బహిరంగ సభలో చదివి వినిపించారు. మండలంలో 1178 పనులకు గాను 10కోట్ల 74వేల 111 రూపాయలు కూలీలకు,3 కోట్ల 39లక్షల 66వేల 320 రూపాయలు మెటీరియల్ పేమెంట్,వెరసి 13కోట్ల 40లక్షల 40వేల 431 రూపాయలు వెచ్చించారని వారు తెలిపారు. 95లక్షల 14వేల 848 రూపాయలు పనులు చేయకుండానే డబ్బులు మంజూరు చేశారని ఎస్ఆర్పి బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 5 లక్షల 96వేల 131 రూపాయల విలువ చేసే వివిధ రకాల పండ్ల మొక్కలను రీ ప్లాంటేషన్ చేసుకోవాలని,16 వేల 235 రూపాయలు రికవరీ చేసి,పది వేల 95 రూపాయలు పెనాల్టీ వేశామని జిల్లా విజిలెన్స్ అధికారిని షకీలా బేగం తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత యాదవ్, జడ్పిటిసి మురళీధర్ రెడ్డి,డిడిఓ రామచంద్ర రెడ్డి,ఎంపీడీఓ కొండయ్య,పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ప్లాంటేషన్ టెక్నికల్ అసిస్టెంట్ రత్నం,ఈసీలు రాఘవేంద్ర, జిలాని నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు,వివిధ గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు,సీనియర్ మేటీలు తదితరులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డా.బైరెడ్డి శబరి అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 3:**



నందికొట్కూరు పట్టణంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి విస్తృతంగా పర్యటించారు. ఆదివారం బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన
పలు క్రీడా, సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. టీమ్ ఐ.ఆర్ మరియు భాను టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంమున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా ముగిసింది. అనంతరంనందికొట్కూరు పట్టణ పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో (గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) వారి రూ. 39 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న చిల్డ్రన్స్ పార్కు మరియు ఓపెన్ ఎయిర్ జిమ్ పనులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. ముందు, భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆత్మకూరు డీ.యస్.పి రామాంజీ నాయక్, పట్టణ సి.ఐ పి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సి.ఐ టి. సుబ్రమణ్యం మరియు పోలీసు సిబ్బంది పూలబొకేలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు రఘురామి రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, టీ.డీ.పి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, సుకూర్ మియ్యా కౌన్సిలర్ లు పి. చాంద్ భాష, లాలు ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మురళీధర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్షావలి, కురువ శ్రీను, వి. ఆర్ శ్రీను, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిడుతూరు సి హెచ్ సి హాస్పిటల్లో

**: సిజేరియన్ ఆపరేషన్ విజయవంతం డాక్టర్లను అభినందిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 3 :**

నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం చెరకుచెర్ల గ్రామానికి చెందిన గాయత్రి కి (గర్భిణికి) మిడ్తూరు సి హెచ్ సి హాస్పిటల్ నందు మొట్టమొదటిసారిగా 2వ కాన్పు సిజేరియన్ ద్వారా ఆపరేషన్ విజయవంతం చేసిన సందర్భంగా డాక్టర్లను అభినందించి, మహిళ యోగక్షేమాలు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అడిగి తెలుసుకున్న రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొనడం జరిగినది.

# క్షీణించిన రూపాయి విలువ

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. ంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది.

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.



# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు..

సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది.

మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**చమురు ధరలు..**

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

**రూపాయి పతనం**

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**ట్రంప్ విధానాలపై అనిశ్చితి**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు.

ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.




# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు.

రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా..

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

**ఇదీ సంగతి..**

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో.. కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు. ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి. క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు. నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం




దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి.**

# కార్చిచ్చు వేళ అందినకాడికి దోచుకుంటున్న దొంగలు..




అమెరికాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదవుతున్నాయి. చాలా మంది ధనవంతులు, సెలబ్రిటీలు తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ విపత్తును కొందరు అవకాశంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతుండటం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

బిలియనీర్లు, హాలీవుడ్ స్టార్స్ వదిలేసి వెళ్లిన ఇళ్లను దోపిడీ దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు ఇది ఓ సవాల్‌గా మారింది. కార్చిచ్చు కారణంగా జనాలను రక్షించడంతోపాటు ఇటు దొంగతనాలను అరికట్టాల్సి రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ దొంగతనాలకు పాల్పడుతున్న 29 మందిని అరెస్ట్ చేశారు. అందులోని ఓ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది వేషం ధరించి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారందరినీ అరెస్ట్ చేశారు. దొంగతనాలను అరికట్టేందుకు షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తోంది.

**24కు పెరిగిన కార్చిచ్చు మృతులు**

వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్రెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది.



# భూ కేంద్రంలో మరో పొర.. ఆ రహస్య నిర్మాణం ఏమై ఉంటుంది?

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

అయితే ఇందుకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు లభ్యమయ్యాయని వారి పరిశోధన పేర్కొన్నది. 'జర్నల్ ఆఫ్ జియోగ్రఫికల్ రీసెర్చ్' ప్రచురితమైన కథనం ప్రకారం, భూమి పొరల్లో కేంద్ర భాగమైన 'ఇన్నర్ కోర్'లో అదనంగా మరో పొర ఉందని శాస్త్రవేత్తల పరిశోధన చెబుతున్నది. ఇన్నర్ కోర్ లోతుల్లో ఉన్న మరో పొర ఇనుము-నికెల్ లోహ మిశ్రమంతో కూడి ఉందని గుర్తించారు. భూకంపం సంభవించాక.. శక్తి తరంగాలు, భూకంప తరంగాలు భూమిలో ఎలా ప్రయాణిస్తున్నాయన్న దానిపై సైంటిస్టులు అధ్యయనం చేస్తున్నారు.

ఈ తరంగాలు వేర్వేరు దిశల్లో వేర్వేరు వేగాలతో పయనిస్తున్న సంగతిని గుర్తించారు. అంతర్గత కేంద్రం (కోర్)లో ఒకటికి బదులు రెండు పొరలు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. మానవులు సహా జంతు జీవ జాలమంతా నివసిస్తున్న బయట పొరను 'క్రస్ట్'గా పిలుస్తారు. దీని కింద ఉన్నది 'మాంటిల్'. ఇక భూమి కేంద్ర భాగాన్ని 'కోర్'గా పేర్కొన్నారు. దీనిని ఇన్నర్, ఔటర్..అనే రెండు భాగాలుగా విడగొట్టారు. భూ అయస్కాంత శక్తి ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నది.

# అమెరికా వలసదారుల దేశం






అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు.

అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు. భారతీయులు ఎక్కువగా పొందే హెచ్1బీ వీసాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు. భారతీయ అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని కొందరు మాటల దాడి చేస్తుంటే ట్రంప్ మౌనం పాటించడం సరికాదు. భారత అమెరికన్లు, ప్రత్యేకించి రిపబ్లికన్ పార్టీలో ఉన్నవారు ఈ ద్వేషానికి వ్యతిరేకంగా గళమెత్తాలి' అని ఆమె అన్నారు.

'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు.

# పాకిస్థాన్‌కు జాక్‌పాట్!



ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది.

ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది. ఈ నదిలో ఎవరూ ఊహించనంత బంగారు నిక్షేపాలు దాగి ఉన్నట్టు పాక్ మీడియా ఇటీవల వెల్లడించింది. వాటి విలువ పాకిస్థాన్ కరెన్సీలో రూ.60 వేల కోట్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.18,500 కోట్లు) ఉండవచ్చని మీడియా కథనాలు వెలువడ్డాయి.

పంజాబ్ ప్రావిన్సులో ప్రవహించే సింధు నదిలో బంగారంతోపాటు ఇతర విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నట్టు పత్రికలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఉత్తరం వైపున ఉన్న హిమాలయాల నుంచి వేగంగా వస్తున్న నదీ ప్రవాహంలోకొట్టుకువస్తున్న బంగారు రేణువులు నది ఒడ్డుకు చేరుకుంటున్నాయని పత్రికలు తెలిపాయి. హిమాలయాల నుంచి సింధు నది రవాణా చేస్తున్న బంగారు నిల్వలు దాదాపు 32.6 మెట్రిక్ టన్నులు ఉంటాయని పాకిస్థాన్‌కు చెందిన పార్లమెంట్ టైమ్స్ దినపత్రిక వెల్లడించింది. ఈ బంగారు నిక్షేపాలు 32 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయని తెలిపింది.

# ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్..

**మగవారి ఒంటరితనాన్ని దూరం చేస్తుందట!**

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట.

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట. పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగల సహచరిణిగా ఈ రోబో ఉండగలదని దీన్ని తయారుచేసిన 'రియల్ బోటిక్స్' కంపెనీ చెబుతున్నది.

లాస్ వెగాస్‌లో జరుగుతున్న '2025-కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్' షోలో తాము అభివృద్ధి చేసిన 'ఆరియా' రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను రియల్‌బోటిక్స్ ఆవిష్కరించింది. దీని గురించి కంపెనీ సీఈవో ఆండ్రూ కిగ్వెల్ మాట్లాడుతూ, 'పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగలిగేది, మనుషుల నుంచి వేరు చేయలేని విధంగా ఉండేలా ఓ రోబోను తీసుకురావాలనుకున్నాం' అని అన్నారు. ఇంతవరకు ఎవ్వరూ చేయని విధంగా భావోద్వేగాలను పంచుకునే ఒక రియలిస్టిక్ రోబోను తయారుచేశామని ఆయన అన్నారు. సహచరణిగా 'ఆరియా' కొంత మందికి మనోహరమైనది, మరికొంత మందికి భయంకరమైనదని కిగ్వెల్ చమత్కరించారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం

**ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు సిసి కెమెరాల్లో గుర్తింపు**

శ్రీశైలం: పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

## గుడివాడలో టిడిపి నేతపై కహత్యాయత్నం

**కత్తులతో హత్య చేయబోగా అడ్డుకున్న స్థానికులు**

**విజయవాడ:** గుడివాడలోని గుడ్‌మేన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడ్‌మేన్ పేట సెంటర్‌లో టిడిపి నేత ఇమ్మాన్యుయెల్‌పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు వైసీపీ వర్గీయులు. ఇమ్మాన్యుయెల్‌ను చంపేందుకు ప్రయత్నిస్తుండగా.. స్థానికులు అడ్డుకున్నారు. దీంతో వారిపైనా వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇమ్మాన్యుయెల్‌తో సహా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి రావడంతో వైసీపీ వర్గీయులు పారిపోయారు. గాయపడిన వారిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గత రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేత రాజేష్‌తో స్వల్ప ఘర్షణ జరిగింది. దీనికి కొనసాగింపుగా ఈ దాడి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న కూటమి పార్టీల నాయకులు బాధితులను పరామర్శించారు. మరోవైపు హాస్పిటల్ ప్రాంగణానికి గుడ్‌మేన్ పేట వాసులు భారీగా చేరుకున్నారు.వైసీపీ నాయకుల నుండి తనకు ప్రాణహాని ఉందని టీడీపీ నేత ఇమ్మాన్యుయెల్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది వరకు తనపై దాడి చేశారన్నారు. వైసీపీ నేతలు రాజేష్, ఎలిషా ప్రోత్బలంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. స్థానికులు స్పందించి అడ్డుకోకుంటే ఇమ్మాన్యుయెల్‌ను చంపేసేవారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ప్రమాదంలో దంపతుల దుర్మరణం

హైదరాబాద్,జనవరి 2(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళు న్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొత్తపేటలోని మృతుల కుమార్తెకు సైతం ఈ సమాచారం అందించారు.

## మహారాష్ట్ర బీడ్ జిల్లాలో దుర్ఘటన

**బావిలోకి దూకి కుమారుడితో సహా తల్లి మృతి**

ముంబై:మహారాష్ట్ర బీడ్ తాలుకాలో లింబారుయ్ గ్రామ సమీపంలోని వస్తీ ప్రాంతంలో దారుణం చోటు చేసుకుంది. మూడున్నరేళ్ల కుమారుడు వేదాంత్‌తో కలిసి కన్నతల్లి ప్రజక్త రామేశ్వర్ దరాడే (23) నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. బుధవారం ఉదయం ఇంటి నుంచి కుమారుడితోపాటు ఆమె బయటకు బయటకు వెళ్లింది. ఇంటికి తిరిగి ఎంతసేపటికి రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు వారి కోసం పరిసర ప్రాంతాల్లో గాలించారు. వారి ఆచూకీ ఎక్కడ లభ్యం కాలేదు. ఇంటికి300 మీటర్ల దూరంలోని బావిలో చూడగా.. రామేశ్వర్ దరాడే విగత జీవిగా పడి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. మహిళ మృతదేహాన్ని వెలికి తీశారు.నూతిలో నీరు అధికంగా ఉండడంతో.. ఆమె కుమారుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో ఐదు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి.. నూతిలోని నీటిని బయటకు తీశారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని బావిలో పోలీసులు కనుగొన్నారు. ఆ మృతదేహన్ని సైతం బయటకు తీశారు. ఆ తర్వాత ఈ మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం బిడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడితో కలిసి ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణం తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులను పోలీసులు విచారిస్తున్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసయి అప్పలపాలు

**తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య**

కామారెడ్డి: ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం కారణంగా మరో యువకుడు బలయ్యాడు. కామారెడ్డి జిల్లాలోని ఓం శాంతి కాలనీకి చెందిన శ్రీకర్(30) అనే యువకుడు ఆన్‌లైన్ గేమ్‌లో నష్టాలు రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంత కాలంగా శ్రీకర్ ఆన్‌లైన్ బెట్టింగ్స్, రమ్మీ వంటి గేమ్స్‌కు బానిసయ్యాడు. తల్లిదండ్రులు, స్నేహితులు ఎంతగా వారించినా వారి మాటలు పట్టించుకోలేదు. తొలుత చిన్న మొత్తాల్లో లాభాలు రావడంతో.. మరింత ఆశతో బంధువులు, స్నేహితుల వద్ద అప్పుచేసి మరీ ఆడటం మొదలుపెట్టాడు. గత రెండు సంవత్సరాలుగా సుమారు రూ. 20లక్షల వరకు ఆన్‌లైన్ గేమ్‌లో నష్టపోయాడని బాధితుడు తల్లి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీకర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అతడు ఏయే యాప్‌లలో ఎంత డబ్బు పోగొట్టుకున్నాడు? ఎవరెవరు అతన్ని వేధించారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. రెండేళ్లుగా ఎన్నో చోట్ల అప్పులు తీసుకున్నాడని.. ఇటీవల అప్పిచ్చిన వాళ్లు తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల డిజిటల్ యాక్టివిటీస్‌పై దృష్టి సారించాలని, బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

**ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు**

**వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.
త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ. 2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ. 5 వేలు , హెవీ వాహనాలకు రూ. 10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగుతున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.
వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా
చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ. 1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు.
హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

**గన్ పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు**

**సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా**

**స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం**



హైదరాబాద్: శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

## కవిత కెసిఆర్ వదిలిన బాణమే

**అందులో అనుమానం లేదన్న కోమటిరెడ్డి**

**సిఎం రేవంత్ అంటే అభిమానమని వ్యాఖ్య**

హైదరాబాద్:తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ వదిలిన బాణం కవిత అని ఆయన అభివర్ణించారు. కవిత కన్ఫ్యూజన్‌లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తోందని వ్యంగ్యంగా అన్నారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన తండ్రి మీద సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె.. హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదు? అంటూ కవితను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సీఎం స్పందనపై కవిత శుక్రవారం కాస్తా ఘాటుగా స్పందించారు. దీనికి కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తనకు సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ఎవరు ఏమన్నా అంటే కౌంటర్ ఇస్తానన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మంత్రి పదవి కోసం తాను ఏ రోజు పాకులాడలేదని చెప్పారు. మంత్రి పదవి కావాలంటూ తాను ఎవరిని అడగలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవినే తాను త్యాగం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనకు, తన తమ్మునికి మధ్య ఎటువంటి గొడవలు లేవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జనవరి 1వ తేదీ గురువారం సాయంత్రం ప్రజాభవన్‌లో జలాలు – నిజాలు అంశంపై తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. దీనికి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు పార్టీలోని సీనియర్లు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వల్లే తగ్గిదంటూ సీఎం రేవంత్ కాస్తా ఘాటుగా స్పందించారు. సీఎం చేసిన వ్యాఖ్యలపై కవిత మండిపడ్డారు. కవిత వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## గుండెపోటుతో యూపి బిజెపి ఎమ్మెల్యే మృతి

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం యోగి**

లక్నో: ఉత్తరప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ శ్యామ్ బిహారీ లాల్ శుక్రవారంనాడు గుండెపోటుతో కన్నుమూశారు. బరేలీ జిల్లా ఫరీద్‌పూర్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఫిలిబిత్ రోడ్డులోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. జనవరి 1వ తేదీన ఆయన 60వ పుట్టినరోజు జరుపుకొన్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, క్యాబినెట్ మంత్రి ధర్మపాల్ సింగ్ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్యామ్ బిహారీ లాల్ పాల్గొన్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఎమ్మెల్యే శ్యామ్ బిహారీ లాల్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రీరాముని ప్రార్థిస్తున్నానని ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ్ బిహారీ లాల్ గతంలో రోహిల్‌ఖండ్ యూనివర్శిటీ హిస్టరీ డిపార్ట్‌మెంట్ అధిపతిగా పనిచేశారు. 2012లో ఫరీద్‌పూర్ (రిజర్వ్‌డ్) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ టిక్కెట్టుపై పోటీచేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2017లో తిరిగి పోటీ చేసి సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి డాక్టర్ సియారామ్ సాగర్‌పై గెలిచారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి ఫరీద్‌పూర్ నుంచి గెలిచారు. పార్టీలో ప్రముఖ నేతగా పేరు తెచ్చుకున్నారు.

## ఆర్వోబి పనులపై అపోహాలు వద్దు

గుంటూరు: శంకర్ విలాస్ ఆర్‌ఓబీ పనులను సకాలంలో పూర్తి చేస్తామని, ఎవరు కూడా అపోహలకు గురి కావద్దని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆర్‌ఓబీ పనులపై ఎవరూ అపోహలకు గురి కావద్దని అన్నారు. సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు.శుక్రవారం గుంటూరు జిల్లాలో పెమ్మసాని పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబీని చెప్పిన సమయానికే పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. 2027 జూలైలోపే ఈ ఆర్‌ఓబీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. జీజీహెచ్ వైపు 11 పిల్లర్లకుగాను 9 పూర్తి అవుతున్నాయని వెల్లడించారు. తాలూకా వైపు 5 ఫిల్లర్లు నిర్మించామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఒక సైడు పనులు పూర్తి చేసి రెండో వైపు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ పనుల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా షాపుల యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

## అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు

హైదరాబాద్: అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు అయ్యాయని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. శాసనసభలో గంటల తరబడి మైక్‌ను మజ్లీస్‌కు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఓవైసీ కోసమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ పెట్టిందా అని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో రాకేశ్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పదాన్ని మరిచిపోయిందని విమర్శించారు. హిందూ ఎమ్మెల్యేలను విస్మరిస్తుందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ విషయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్‌లో హిందూ ఎమ్మెల్యేలకు అవమానం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ఎమ్మెల్యేలు ఉన్న చోట అభివృద్ధి ఎందుకు జరగడం లేదని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. తమ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 500 కోట్లు ఇచ్చిందని ఓవైసీ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రస్తావించారు. అత్యధిక పన్ను కడుతున్న హిందువుల సొమ్మును ముస్లింలకు దోచి పెడుతున్నారని ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేదని.. తోక లేదని ఎద్దేవా చేశారు. దోచుకోవడానికి
అప్పుడు కాళేశ్వరం.. ఇప్పుడు మూసీని తెరమీదకు తెచ్చారని దెప్పిపొడిచారు. గ్రామీణ తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని ఆరోపణలు చేశారు. భూముల ధరలు పెంచుకునేందుకే.. గ్రామాలను పట్టణీకరణ చేస్తోందని అన్నారు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి.కాళేశ్వరం, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులతో నిజామాబాద్ జిల్లాకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాకు నష్టం చేయొద్దని హితవు పలికారు. నిజాంసాగర్ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పుణ్యకాలం గడిచిపోయిందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల కాంగ్రెస్ పాలన డీపీఆర్‌లకే సరిపోతుందని విమర్శించారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు పూర్తికావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో నియోజకవర్గానికి రూ. 25కోట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రజలను మభ్యపెట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు పెట్టారని విమర్శించారు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి.బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని అసెంబ్లీ నుంచి ఆ పార్టీ నేతలు వాకౌట్ చేశారని ఎద్దేవా చేశారు. చిన్న అంశంపైన భయపడి వాకౌట్ చేస్తే ఎలా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పిస్తామని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలకు హరీశ్‌రావు, కవితలపై ఫిర్యాదు చేయాలని సూచించారు. కవిత సరైన ఆధారాలతో హరీశ్‌రావుపై ఫిర్యాదు చేస్తానంటే తాను సపోర్టు చేస్తానని స్పష్టం చేశారు. మండలి చైర్మన్ తక్షణమే కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్ చేశారు. కవిత రాజీనామా ఆమోదించకపోవడంతో శాసన వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోతుందని చెప్పుకొచ్చారు. మండలి చైర్మన్‌ను తాను కలిసి కవిత రాజీనామా ఆమోదించాలని కోరుతానని పైడి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?



స్పీకర్ తీరుపై జగదీశ్ రెడ్డి అసహనం

హైదరాబాద్: అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయిందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వనన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.


## స్కూలు బస్సు బోల్తా..తప్పిన ప్రమాదం

ఖమ్మం: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెళిశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెళిశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణెళిశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

## అన్వేష్ కోసం ముమ్మర దర్యాప్తు

**ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసుల లేఖ**

హైదరాబాద్: యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు సమర్పించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసులు లేఖ రాశారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి సమాధానం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. కాగా.. ఇటీవల హిందూ దేవతలపై అన్వేష్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. విదేశాల్లో ఉంటూ దేవీదేవతలపై అన్వేష్ వివాదాస్పద కామెంట్స్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అన్వేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.





# బరువు తగ్గడమే కాదు గుండెకు కూడా మంచిదే..!


బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమి కంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్ టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధు లను దరిచేరకుండా రక్షిస్తుంది.

బొబ్బర్లు.. వీటిని కొన్ని ప్రాంతాల్లో అలసంద గింజలని కూడా పిలుస్తుంటారు. బొబ్బర్లతో వడలు, పునుగులు, దోశలు ఇలా రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చు. బొబ్బర్లు రుచిగా ఉండటమే కాదు.. పోషకాలు అధికంగా ఉంటాయి. బొబ్బర్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఫోలిక్ యాసిడ్, రాగి, ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, సోడియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. బొబ్బర్ల మన డైట్‌లో తరచూ తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.. బొబ్బర్లు తరచు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో కరిగే డైటరీ ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం ప్లాస్మాలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బొబ్బర్లలోని ఫైటోస్టెరాల్స్ అనే స్టెరాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. బొబ్బర్లు మన ఆహారంలో చేర్చుకుంటే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ ముప్పు తగ్గుతుంది. బొబ్బర్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు.. లిపిడ్ ప్రొఫైల్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక పరిశోధనలు నిరూపించాయి.



షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.. బొబ్బర్లలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ వారి డైట్ తరచూ బొబర్లు చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, డయాబెటిస్ మెల్లిటస్ ముప్పును తగ్గించడానికి సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.



బొబ్బర్లలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడ తాయి. వీటిలో సోడియం కంటెంట కూడా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ కంటెంట్ సున్నా ఉంటుంది. ఇవన్నీ బరువు తగ్గిగంచడానికి , బరువును కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. బొబ్బర్లలోని ఫ్లేవనాయిడ్లు, మెగ్నీషియం, పొటాషియం గుండె కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ మార్కర్లను తగ్గిస్తుంది. బొబ్బర్లలో డైటరీ ఫైబర్, ప్రొటీన్ సమృద్ధిగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, రక్తపోటు స్థాయిలను కంట్రోల్‌లు ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో చావ్లీలో ఫైటోస్టెరాల్ సమ్మేళనాలు కూడా ఉంటాయి, ఇవి శరీరంలో లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి.

ఈ అనారోగ్యాలకు చెక్ పెడుతుంది.. బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్‌టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను దరిచేరకుండా రక్షిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుం ది. చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి. తద్వారా మృదువైన, ఆరోగ్యకరమైన చర్మం పొందవచ్చు.

# గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా..



గుడ్లలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పిల్లలు, పెద్దలు ఎక్కువగా తింటారు. కాబట్టి, ఎక్కువగా తీసుకొస్తారు. అయితే, వీటిని ఎక్కువ రోజులు అలానే తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి.

ఫ్రిజ్‌లో.. సాల్మెనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టొద్దు. గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపడకూ దదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పై భాగానికి కొంచెం వెడల్పుగా ఉండే భాగాన్ని కింద భాగాన్ని ఉంచాలి. దీని వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి.

మనం జనరల్‌గా వంటకి రిఫైండ్ ఆయిల్ వాడతారు. ఈ ఆయిల్‌తో రెండు వారాల పాటు గుడ్డు పాడవ్వకుండా చేయొచ్చు. గుడ్డు పెంకుపై కొద్దిగా వంట నూనె వేయండి. గుడ్లు కనీసం 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి.



టిష్యూ పేపర్స్.. గుడ్డు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే ఒక్కో గుడ్డుని టిష్యూ పేపర్స్‌తో చుట్టి స్టోర్ చేయండి. దీని వల్ల ఈ గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఇలాంటి కొన్ని టిప్స్ పాటిస్తే గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కాబట్టి, చక్కగా వీటిని ఫాలో అయి గుడ్లని ఎక్కువరోజులు తాజాగా ఉంచుకోవచ్చు.

# నీళ్లు తాగకూడదు..!






ఏదైనా ఆహారం తినేప్పుడు.. నీళ్లు తాగడం సహజం. అయితే, కొన్ని ఆహారపదార్థాలు తినేప్పుడు.. నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. చాలా ఆహార పదార్థాలతో నీరు తీసుకోవడం సురక్షితం కాదని అంటున్నారు, వీటి కారణంగా అజీర్ణం, అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అంటున్నారు. నీటితో కలిపి తీసుకోకూడని ఆహారం పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. అరటిపండు తినేప్పుడు నీళ్లు ఎక్కువగా తాగితే.. కడుపులోని గ్యాస్ట్రిక్ జ్యూస్‌లు కరిగిపోతాయి. దీని కారణంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అరటిపండ్లు తినేప్పుడు నీళ్లు తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

కమల, ద్రాక్షపండ్లు, బత్తాయి, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినేప్పుడు నీళ్లు తాగితే.. కడుపు అసౌకర్యంగా ఉంటుంది, కడుపు పూర్తిగా నిండిన అనుభూతి ఉంటుంది. వాటిని మితంగా తీసుకోవడం, అవి తిన్న తర్వాత గ్యాప్ ఇచ్చి నీళ్లు తాగడం మంచిది.

పెరుగులో ప్రోబయోటిక్స్ మెండుగా ఉంటాయి. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. ఈ ప్రోబయోటిక్స్ ఎఫెక్ట్ తగ్గుతుంది.

మసాలా ఆహారం, స్పైసీ ఫుడ్స్‌తో నీళ్లు ఎక్కువగా తాగితే.. అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నీరు వేడిని వ్యాపింపజేస్తుంది, మంటను మరింత తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్స్ తిన్నప్పుడు నోరు చల్లబరచడానికి పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు మంచి ఎంపిక.

రైస్‌తో పాటు నీళ్లు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రి యకు అవసరమైన యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. అన్నం తినేప్పుడు నీరు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ముఖంపై ముడతలు తగ్గుతాయి..



వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు వస్తాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ముడతలు తగ్గుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకోండి. అందాన్ని పెంచడంలో ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా ముడతల్ని తగ్గించడంలో కూడా ఇంటి చిట్కాలను వాడొచ్చు. ఇందుకోసం కోడిగుడ్డు తెల్లసొన కూడా హెల్ప్ చేస్తుంది. తెల్లసొన వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గుతాయి. ఇది చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుపోయి చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మరి ఈ ఎగ్ మాస్క్ ఎలా ప్రిపేర్ చేయాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.



ముడతలు రావడానికి కారణాలు.. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ముడతలు పెరుగుతా యి. స్కిన్ కేర్ లేకపోవడం, హై కెమికల్స్ క్రీమ్స్ వాడడం, పోషకాహార లోపం, హైడ్రేషన్ తగ్గడం వల్లే చిన్న వయసులో ముడతలు వస్తాయి. వీటికి ఇంటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చు. ఎగ్ వైట్, కాఫీ మాస్క్..

కావాల్సిన పదార్థాలు... 1 కోడిగుడ్డు తెల్లసొన, కాఫీ పొడి -1 చెంచా, టమాట రసం 2 చెంచాలు, తయారీ విధానం.. ముందుగా గుడ్డు తెల్లసొన బీట్ చేయండి. అందులోనే టమాట రసం, కాఫీ పొడి వేసి బాగా కలపండి. ముందుగా ఫేస్‌ని క్లీన్ చేసి ఓ టవల్‌ని వేడి నీటిలో ముంచి బాగా పిండాలి. టవల్ వేడిగా ఉన్నప్పుడే ముఖంపై పెట్టండి. దీంతో చర్మ రంధ్రాలు ఓపెన్ అవుతాయి. ఇప్పుడు గుడ్డులోని తెల్లసొనని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. బెనిఫిట్స్..



వారానికి రెండు సార్లు ఈ ఫేస్ మాస్క్ వాడితో చర్మ మలినాలు తొలగిపోయి మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మంపై ముడతలు, ఫైన్‌లైన్లని తగ్గిస్తాయి. ఇది క్లియర్ స్కిన్‌ని అందించి మంచి యాయిశ్చరై జింగ్ లక్షణాలను అంది చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# వాడుతున్న తేనె మంచిదేనా..?






తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. దీనిలో మెండుగా ఉండే.. ఔషధగుణాలు అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె, నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. తక్షణ శక్తి లభిస్తుంది. రోగనిరోధకతా పెరుగుతుంది. అయితే, మార్కెట్లో కల్తీ తేనె దందా ఎక్కువైంది. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో మిక్స్ చేస్తున్నారు. అడవి తేనె అని చెప్పుకూంటూ రోడ్ల పక్కన అమ్మేవారూ.. తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్నారు. అయితే, కల్తీ తేనె ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ తేనెను

ఇంట్లోనే ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో చూద్దాం. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి.. వాటర్ డిసోల్యూషన్ టెస్ట్ సహాయపడుతుంది. ఈ టెస్ట్ చేయడానికి, ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేయండి. ఆ తేనె స్వచ్ఛమైనదైతే.. అది నీటిలో సులభంగా కరగదు.. గ్లాసు అడుగున స్థిరపడుతుంది. ఒకవేళ మీ తేనె నీటిలో సులభంగా కరిగిపోతే.. అది కల్తీదని అర్థం. చాలా కంపెనీలు చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల సిరప్‌లు వేసి తేనె అని నమ్మిస్తున్నారు. ఇవి నీళ్లలో సులభంగా కరుగుతాయి. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి... పేపర్ టవల్ టెస్ట్ సులభమైన పద్ధతి. ఇది చేయడానికి పేపర్ టవల్ షీట్ తీసుకుని దానిపై తేనె వేయండి. తేనె స్వచ్ఛంగా ఉంటే.. పేపర్ టవల్ షీట్ దాన్ని త్వరగా పీల్చుకోలేదు. తేనె చుక్క స్టేబుల్‌గా ఉంటుంది. దాని సహజ స్నిగ్ధత, మందాన్ని ప్రదర్శిస్తుంది. ఒకవేళ పేపర్ టవల్ షీట్ తేనెను త్వరగా పీల్చుకుంటే అది కల్తీ అయ్యిందని అర్థం. దానిలి నీళ్లు, చక్కెర పాకం ఉండొచ్చు. తేనె కల్తీని గుర్తించడానికి.. హీట్ టెస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కొంచెం తేనె తీసుకుని.. వేడి చేయండి. స్వచ్ఛమైన తేనె కారామెలైజ్ అవుతుంది, బంగారు రంగులోకి మారుతుంది, మంచి వాసన వస్తుంది. ఒకవేళ తేనె కల్తీదైతే.. తేనె కాలిపోతుంది, కాలిన వాసన వస్తుంది. తేనె రంగు ద్వారా.. దాని స్వచ్ఛతను గుర్తించ వచ్చు. స్వచ్ఛమైన తేనె సాధారణంగా బంగారం, కాషాయం రంగులో ఉంటుంది. తేనె వచ్చే మూలం బట్టి కూడా దాని రంగు కొద్దిగా మారవచ్చు. మీ తేనె చాలా స్పష్టంగా కనిపిస్తే, లేత రంగులో ఉంటే.. దానిలో నీరు, స్వీటెనర్లు యాడ్ చేశారని అర్థం. తేనె కాలక్రమేణా మందంగా మారుతుంది, స్ఫటికలుగా మారుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా సహజమైనది, ఇలా జరిగితే అది స్వచ్ఛమైనదని అర్థం. ఒకవేళ మీ తేనె ఎప్పటికీ స్ఫటికలుగా మారకుండా, ద్రవ స్థితి లోనే ఉంటే.. అది ఉత్పత్తి సమయంలో అధిక వేడి, ప్రాసెసింగ్‌కు గురైందని అర్థం. ఇవి స్ఫటికీకరణకు కారణమయ్యే సహజ ఎంజైమ్‌లు, కణాలను నాశనం చేయ గలవు. వెనిగర్‌ను ఉపయోగించి.. తేనె స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన తేనెకు సహజంగా ఎసిడిక్ స్వభావం ఉంటుంది, వెనిగర్ మాదిరిగానే తక్కువ ఉంటుంది. కాబట్టి ఇది దానితో వెంటనే రియాక్ట్ అవ్వదు. కల్తీ తేనెలో నీరు, చక్కెర యాడ్ చేసి ఉండవచ్చు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా..

టీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ, ఎక్కువగా తాగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల ఏయే సమస్యలు వస్తాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆఫీసులో టీ తాగడం వల్ల శరీరానికి, మనసుకి రీఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా జాబ్ చేసేవారు రోజుకి రెండు సార్ల కంటే ఎక్కువసార్లు తాగుతారు. బాడీ రిఫ్రెష్ అవ్వడానికి అప్పడ ప్పుడు తాగడం మంచిది కాదు. అదే టీ తాగేటప్పుడు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.

ప్లాస్టిక్ కప్స్.. చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే, ఇది అస్సలు మంచిది కాదు. వీటి బదులు సిరామిక్ కప్స్‌లో తాగడం, టంబ్లర్ వాడడం మంచిది. ప్లాస్టిక్ కప్పుల నుండి టీ తాగడం వల్ల పేగుల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరతాయి. ముఖ్యంగా రోజుకి రెండు, మూడు సార్లు టీ తాగే వ్యక్తులకి ఇవి తాగిన ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయి. ఇవి క్యాన్సర్‌కి కారణవుతాయి. ఇది ఇలానే కొనసాగితే మీ ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. దీనిని బట్టి వంధ్యత్వ సమస్యలు కూడా వస్తాయి.



భోజన సమయంలో.. ఆఫీసులో టీ తాగడం వల్ల చాలా మందికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. బాగా అలసిపో యినప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. మధ్యాహ్నం భోజనానికి గంట ముందు, గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిది. టెంపరేచర్.. మీరు ఆఫీస్‌లో ఏసీ రూమ్‌లో కూర్చుని ఉంటారు. ఆ టైమ్‌లో గోరువెచ్చని టీ తాగడం మంచిది. అయితే, ఆఫీస్ బయట వాతావరణాన్ని గమనించాలి. దీని గురించి చెప్పాలంటే, బయట వేడిగా ఉన్న సమయాల్లో ఎక్కువగా టీ తాగడం మానుకోవాలి.

పంచదార.. మీరు ఆఫీసులో ఎన్నిసార్లు టీ తాగుతున్నారో మాత్రమే మీరు ట్రాక్ చేస్తారు. కానీ, మీరు చక్కెరని కలిపిన ప్రతిసారి అది మీ రోజువారీ కేలరీలని పెంచుతుంది. రోజుకి సగటున తీసు కునే కేలరీలను 2000 అయితే, మీరు ఆఫీసులో రోజుకి రెండు, మూడు కప్పుల టీ తాగిన ప్రతి సారీ కనీసం ఓ చెంచా చక్కెర కలిపినా, ఆ చక్కెర మాత్రమే మీ శరీరానికి 300 కంటే ఎక్కువ కేలరీలను అందిస్తుంది. ఇది ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియ వంటి పనితీరుపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆఫీసులో పనిచేసినప్పుడు కొన్నిసార్లు అలసటగా అనిపించినప్పుడు కప్పు టీ తాగుతారు. అయితే, రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా టీ తాగితే నిద్రసమస్యలు రావడం పక్కా. టీలోని కెఫిన్ మనకు రీఫ్రెష్‌మెంట్ ఇచ్చినప్పటికీ రెండు కప్పులకి మించి తాగొద్దని చెబుతున్నారు నిపుణులు.

# డెస్క్ బాజ్ చేస్తున్నారా..?

ఆఫీసుల్లో కుర్చీ మీద కూర్చొని పనిచేయడాన్ని మనం సంతోషంగా భావిస్తాం. అయితే గంటల తరబడి కుర్చీకి అతుక్కుపోయి పనిచేయడం మన ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక శ్రమలేనివారికి, ఎక్కువసేపు కూర్చువడం, డెస్క్ జాబ్ చేసే వాళ్లకు, నిశ్చల జీవనశైలి పాటిస్తున్నవారికి



మతిమరపు వచ్చే ముప్పు ఎక్కవగా ఉంటుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అయినప్పటికీ జీన్స్, వయస్సు, జీవనశైలి ఎంపికలు, హెల్త్ కండీషన్ కూడా మతిమరపు వచ్చే అవకాశాన్ని ప్రభావితం చేయగలవని నిపుణులు చెబుతున్నారు. అయితే శారీరకంగా చురుగ్గా ఉండే వారితో పోలిస్తే నిశ్చల జీవనశైలి ఉన్న వ్యక్తులకు చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం గుర్తిం చింది. శారీరక శ్రమ స్థాయిలతో సంబంధం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చిత్తవై కల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం చూపించింది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. కూర్చునే చోట టేబుల్‌ను బాగా పైకి కాకుండా, కిందకు



కాకుండా సరైన పద్ధతిలో అమర్చుకోవాలి. చేతులపై ఒత్తిడి పడకుండా అవి సేదతీరేలా టేబుల్‌పై ఉంచుకునేలా టేబుల్‌ను అమర్చుకో వాలి. కుర్చీని కూడా బాగా ఎత్తులో కాకుండా, బాగా కిందకు కాకుండా కాళ్లను నేలకు ఆనిం చేలా మాత్రమే కుర్చీ ఉండేలా చూసుకోవాలి. ఎక్కువసేపు కూర్చోకుండా గంట, గంటన్నరకు ఒకసారి లేచి అటూఇటూ నడవాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

శారీరక శ్రమ లేకపోవడం.. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తక్కువవు తుంది, ఇది డిమెన్షియా ముప్పు పెంచుతుంది. రెగ్యులర్ వ్యాయామం మెదడుకు రక్త ప్రవా హాన్ని ప్రోత్సహిస్తుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ వ్యాయామం చేస్తే.. అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.



# 17 నుంచి 593కు పెరిగిన షేరు..

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? దీర్ఘకాలం పాటు హోల్డ్ చేస్తున్నారా? షార్ట్ టర్మ్‌లోనే మంచి లాభాలు ఆశిస్తున్నారా? చాలా వరకు పెట్టుబడులు పెట్టి ఓపికతో ఎదురుచూస్తే దీర్ఘకాలంలో అదిరిపోయే రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. అయితే కొన్ని స్టాక్స్ షార్ట్ టర్మ్‌లో అద్భుతమైన లాభాలు అందిస్తాయి. కానీ మనం ఇప్పుడు మాట్లాడుకోబోయే స్టాక్ మాత్రం షార్ట్ టర్మ్‌లో అదే విధంగా లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించడం విశేషం. 6 నెలల్లోనూ వందల శాతం మేర స్టాక్ పెరిగింది. అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటే మంచిది. అప్పుడే పెద్దగా రిస్క్ లేకుండా లాభాలు ఆశించవచ్చు.

ఆ స్టాక్ పేరే జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ స్టాక్‌లో ఐదేళ్ల కిందట రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేసినా.. ఇప్పుడు వారి సంపద రూ.18 లక్షలు కావడం విశేషం. అదే లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 36 లక్షలొచ్చాయి. జై బాలాజీ ఇండస్ట్రీస్ 1999లో ప్రారంభమైంది. 2023, సెప్టెంబర్ వరకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. ఈ స్టీల్ స్పాంజ్ ఐరన్ బిజినెస్ కంపెనీలో ప్రమోటర్ల వాటా 60 శాతానికిపైగా ఉంది. %ఖీ××% వాటా 0.76 శాతం కాగా.. పబ్లిక్ హోల్డింగ్స్ 17.46 శాతంగా ఉంది. ఈ జై బాలాజీ కంపెనీ మార్కెట్ విలువ రూ. 9.65 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 641.90 కాగా.. కనిష్ట విలువ రూ. 39.05. ఇక శుక్రవారం సెషన్ ముగిసే సరికి ప్రస్తుతం రూ. 593 వద్ద ఉంది. ఈ స్టాక్ షార్ట్ టర్మ్‌లో అలాగే లాంగ్ టర్మ్‌లో ఎలాంటి రిటర్న్స్ ఇచ్చిందో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రస్తుతం కాస్త ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్న ఈ స్టాక్ గత 6 నెలల కాలంలో ఏకంగా 630 శాతం పెరిగింది. అంటే 6 నెలల కిందట మే నెలలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెడితే ఇప్పుడు వారి సంపద రూ. 7.30 లక్షలకు చేరింది. ఇక ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే దాదాపు 1000 శాతం పెరిగింది. ఈ సంవత్సరం ఆరంభంలో ఇందులో రూ. లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 10 లక్షలకుపైగా లాభం వచ్చింది. ఏడాది వ్యవధిలో 1350 శాతం పెరిగింది. లక్షను రూ. 15 లక్షలు చేసిందన్నమాట. షార్ట్ టర్మ్‌లో కాదు.. లాంగ్ టర్మ్‌లో అంటే గత ఐదేళ్లలో మైండ్ బ్లోయింగ్ రిటర్న్స్ అందించింది. ఈ క్రమంలో 3388 శాతం పెరిగింది. ఈ లెక్కన ఐదేళ్ల కింద లక్ష పెట్టుబడితో ఈ షేర్లు కొన్నవారు అలాగే హోల్డ్ చేసినట్లయితే ఇప్పుడు వారి చేతికి రూ. 35 లక్షలు రావడం విశేషం. రానున్న రోజుల్లోనూ ఈ స్టాక్ పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# మీరు కారు కొనాలనుకుంటున్నారా?

కొత్త సంవత్సరానికి ముందు, ఏడాది చివర్లో మంచి మంచి ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇంకా కొనాలంటే ఇప్పుడే కొనుగోలు చేయడం బెటర్ అని చెబుతున్నారు. వచ్చే సంవత్సరం జనవరి నుంచి కార్ల ధరలు పెరగనున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. అవేంటో చూడండి. దిగ్గజ కార్ మేకర్, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ కీలక ప్రకటన చేసింది. 2024 జనవరి నుంచి కార్ల ధరల్ని పెంచనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫైలింగ్‌లో వెల్లడించింది. పెరిగిన ఒత్తిడి సహా ద్రవ్యోల్బణం, నిర్వహణ వ్యయాలు పెరుగుతున్న కారణంగా కార్ల రేట్లను పెంచాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం సహా ముడి సరకు ధరలు కూడా పెరగడంతో కార్ల ధరల్ని పెంచుతున్నట్లు తెలిపింది మారుతీ సుజుకీ. ఈ ధరల పెంపు జనవరి నుంచి వర్తిస్తుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే ఎంత శాతం పెంచుతుందో మాత్రం ప్రకటించలేదు. మోడళ్లను బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది మారుతీ సుజుకీ. రూ. 3.54 లక్షల నుంచి రూ. 28.42 లక్షల ధరల శ్రేణిలో ఆల్టో నుంచి ఇన్‌విక్టో వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది మారుతీ సుజుకీ. ఈ కంపెనీ చివరిసారిగా ఈ ఏడాది ఏప్రిల్‌లో తన అన్ని రకాల కార్ మోడళ్ల ధరల్ని పెంచింది.



దీని గురించి జనవరిలో ప్రకటన చేసింది. ఇది 1.1 శాతం మేర పెరిగిందని చెప్పుకొచ్చింది. ఇక మారుతీ సుజుకీ విక్రయాలు ఇటీవలి కాలంలో అక్టోబర్ నెలలో భారీగా పెరిగాయి. ఒక నెలలో అత్యధికంగా 1,99,217 యూనిట్లను ఆ నెలలో అమ్మడం రికార్డు. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ఎక్కువ.

ఈ కార్ మేకర్ బాటలోనే మరో దిగ్గజ కంపెనీ కూడా కీలక ప్రకటన చేసింది. జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ కంపెనీ ఆడి ఇండియా.. తమ వాహనాల ధరల్ని 2 శాతం మేర పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది. నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. సంస్థతో పాటే తమ డీలర్ల మనుగడ కోసం ఈ ధరల పెంపు తప్పట్లేదని ఆడీ ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ వెల్లడించారు. ఈ ధరల పెంపు ప్రభావం కస్టమర్లపై వీలైనంత తక్కువగా ఉండేలా చూస్తామని అన్నారు. వీటి ధరల శ్రేణి రూ. 42.77 లక్షల నుంచి రూ. 2.22 కోట్ల మధ్యలో ఉంది.

# క్రెడిట్ కార్డు వాడుతున్నారా?



ప్రస్తుతం క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. బ్యాంకులు ఈజీగా జారీ చేస్తుండడంతో చాలా మంది వినియోగిస్తున్నారు. అయితే, ఆద మరిస్తే నష్టపోవాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డు వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే. కచ్చితంగా తెలుసుకోండి.

క్రెడిట్ కార్డులు వినియోగం అనేది చాలా పెరిగింది. డెబిట్ కార్డుల కన్నా క్రెడిట్ కార్డుల ట్రాన్సాక్షన్లే ఎక్కువగా నమోదవుతున్నాయి. గత అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు ఈజీగా కార్డులను జారీ చేస్తున్నాయి. వివిధ ఆఫర్లు అందిస్తుండడంతో చాలా మంది తీసుకుంటున్నారు. అయితే వినియోగదారులు కార్డులను నిర్వహించడంలో కొన్ని తెలియని తప్పులు చేయొచ్చు. అందువల్ల క్రెడిట్ కార్డుల వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

పిన్ నంబర్: మీ క్రెడిట్ కార్డును పిన్ నంబర్‌తో సహా వేరే వారికి ఇస్తే, వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కార్డు పరిమితి మేరకు ఎంతైనా కొనుగోలు చేయవచ్చు. ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయవచ్చు. అలాగే, దుకాణాలు, రెస్టారెంట్లలో ట్రాన్సాక్షన్లు చేసినప్పుడు కార్డు పిన్ నంబర్ మీరే ఎంటర్ చేయాలి. పిన్ నంబర్ ఎవ్వరికి చెప్పకూడదు. దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంటుంది. పాస్‌వర్డ్: ఆన్‌లైన్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డులు, సీవీవీ నంబర్ వంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. ఈ డేటా బయటి వారికి తెలిస్తే కార్డు దుర్వినియోగం కావచ్చు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం పబ్లిక్ నెట్‌వర్క్‌ను ఉపయోగించొద్దు. ప్రతి 3 నుంచి 6 నెలలకు మీ క్రెడిట్ కార్డు పిన్, ఆన్‌లైన్ లాగిన్ పాస్ వర్డ్‌ను మార్చేయాలి. రోజువారీ క్రెడిట్ లిమిట్: చాలా క్రెడిట్ కార్డు సంస్థలు తమ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా క్రెడిట్ కార్డుపై ట్రాన్సాక్షన్ లిమిట్ నిర్ణయించుకునే అవకాశాన్ని ఇస్తాయి. దేశీయ, విదేశీ ట్రాన్సాక్షన్లను నియంత్రించడం, రోజువారీ గరిష్ఠ వ్యయ పరిమితిని సెట్ చేసుకోవడం లాంటివి చేయవచ్చు. అవసరం మేరకు మాత్రమే లిమిట్ సెట్ చేసుకుంటే జరగబోయే నష్టాన్ని కొంత వరకు నివారించుకోవచ్చు.

క్రెడిట్ స్కోరు, స్టేట్‌మెంట్ తనిఖీ: మీ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్, క్రెడిట్ స్కోరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిలో తప్పులుంటే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. కార్డు ద్వారా రుణాలు తీసుకున్నవారు అన్ని ఈఎంఐలు చెల్లించేస్తే, క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవాలి. భవిష్యత్తులో ఇది ఉపయోగపడుతుంది. కార్డు సమాచారం: బ్యాంకు అధికారిగా లేదా కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా మీకు కాల్ చేసినప్పటికీ కార్డు వివరాలు తెలియజేయకూడదు. అవసరమైతే మీరే నేరుగా కస్టమర్ కేర్‌కు కాల్ చేయాలి. కార్డు బ్లాక్: మీ కార్డుపై మోసపూరిత ట్రాన్సాక్షన్లు జరిగితే, మీ కార్డు జారీ సంస్థను సంప్రదించి కార్డును వెంటనే బ్లాక్ చేయించాలి. మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా కూడా ఆ పని చేయొచ్చు.

# ఏఐతో ఉద్యోగాలు పోతాయా?

ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ



సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్స్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్‌ఫ్లూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వీసా లేకుండా ఆ దేశంలోకి ఎంట్రీ



ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్స్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్‌ఫ్లూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 360 డిగ్రీల్లో మొదలైన ఆపరేషన్.. పలు దిక్కుల నుంచి డ్రిల్లింగ్

ఉత్తరాఖండ్‌లోని కూలిన సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న బాధితులు.. రెండు గంటల్లో వచ్చేస్తారు.. మూడు గంటల్లోగా వచ్చేస్తారు.. రేపటిలోగా వచ్చేస్తారు.. అనే మాటలే గత రెండు వారాలుగా వింటున్నాం. నిర్దిష్టంగా ఎంతకాలం పడుతుందో మాత్రం చెప్పలేని పరిస్థితి. వారు ప్రాణాలతో వస్తారా? అనే ఆశలు బాధిత కుటుంబాల్లో అడుగంటుతున్నాయి. తమ వారికోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. లోపలి చిక్కుకున్న ఓ కార్మికుడి తల్లి.. తన కుమారుడు సొరంగంలో ఉండిపోయాడని తెలిసినప్పటి నుంచి ఇంటిలో పొయ్యి వెలిగించలేదు.

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కూలిన సొరంగం శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అడుగడునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. రెండు వారాలుగా బాధితులు లోపలే ఉండిపోయారు. అన్ని సజావుగా సాగిపోతున్నాయి.. మరికొద్ది గంటల్లోనే వారంతా బయటపడతారని అనుకుంటున్న తరుణంలో ఊహించని ఆటంకంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రెస్క్యూ బృందాలు కార్మికులను చేరుకోవడానికి అనేక దిశల నుంచి డ్రిల్లింగ్ చేస్తున్నాయి. ఆపరేషన్ ఆగిపోతున్నప్పుడు ఏకకాలంలో కార్మికుల శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడంపై దృష్టి సారిస్తున్నారు. ఆగర్ యంత్రం బ్లేడ్లు శిథిలాల్లో చిక్కుకుపోవడంతో సోమవారం నుంచి మ్యానువల్‌గా తవ్వకాలు మొదలుపెట్టారు. మొత్తం 60 మీటర్ల లోతుకు వెళ్లాల్సి ఉండగా.. 48 మీటర్ల వరకూ సాఫీగా సాగింది. అనూహ్యంగా బ్లేడ్లు విరిగిపోయి.. డ్రిల్లింగ్ మిషన్ శిథిలాల్లో చిక్కుకుపోయింది. దీంతో మనుషుల ద్వారా సొరంగానికి సమాంతరంగా



తవ్వకాలు ప్రారంభించారు. ఢిల్లీ నుంచి ఇందుకు కోసం 11 మందితో కూడిన బృందాన్ని రప్పించారు. వీరిలో ఆరుగురు నిపుణులు కూడా ఉన్నారు. 800 మి.మీ. వెడల్పైన పైపు ద్వారా లోపలికి వెళ్లి శిథిలాలను తొలగిస్తారని రెస్క్యూ బృందం తెలిపింది. ఇద్దరు లేదా ముగ్గురు లోపలికి దిగి.. పైపుకు అడ్డుగా ఉన్న శిథిలాలను సామాగ్రి సాయంతో తొలగిస్తారు. వాటిని చక్రాల ఉండే వాహనం ద్వారా బయటకు తీసుకొస్తారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చాలా శ్రమతో కూడుకున్నది. ఎలుకలు బొరియలు చేసినట్టు మైనింగ్ తవ్వకాలల్లో నైపుణ్యం కలిగిన ఈ నిపుణులు అడ్డుగా ఉన్న లోహ శిథిలాలను కూడా కత్తిరించ^గలరు. సమాంతర డ్రిల్లింగ్ ఆపరేషన్‌కు పదేపదే అడ్డంకులు ఎదురవుతున్నందున, రెస్క్యూ టీమ్‌లు నిలువు డ్రిల్లింగ్ ప్రణాళికను అమలులోకి తెచ్చాయి. ఈ ప్లాన్‌లో సొరంగం ముఖద్వారంలో 300 మీటర్ల పాయింట్ నుంచి క్షితిజ సమాంతరంగా డ్రిల్లింగ్ చేసి, ఆపై నిలువుగా 86 మీటర్ల దిగువకు డ్రిల్లింగ్ చేస్తారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ చీఫ్ హర్పాల్ సింగ్ మాట్లాడుతూ.. 31 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తయిందని చెప్పారు. నిలువు డ్రిల్లింగ్ పద్ధతిలో ఒక పెద్ద సవాలు ఏమిటంటే, క్రస్ట్ లేదా టన్నెల్ పైకప్పు ద్వారా డ్రిల్ చేయడం. రెస్క్యూ టీమ్‌లు క్రస్ట్‌కు చేరుకున్న తర్వాత కొద్ది దూరం వరకు అడ్డంగా డ్రిల్ చేసి, ఆపై దాని కింద చిక్కుకున్న కార్మికులకు గాయాలు కాకుండా దాని ద్వారా డ్రిల్ చేయాలని ప్లాన్ చేస్తారు. ఆదివారం నుంచే నిలువు డ్రిల్లింగ్‌ను సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్ నిపుణులు చేపట్టారు. రెస్క్యూ బృందాలు బార్కోట్ నుంచి సొరంగం మరొక చివరలో చిక్కుకున్న కార్మికులను చేరుకోవడానికి ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే ఇది చాలా కాలం పట్టే పద్ధతి. దాదాపు 480 మీటర్ల దూరం డ్రిల్ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా నాలుగు పేలుళ్లు జరిగాయి. ఇప్పటి వరకు కేవలం 10 మీటర్లు మాత్రమే పూడ్చారు. సొరంగం ఎడమ వైపున మినీ టన్నెల్ నిర్మించాలనేది మరొక ప్రణాళిక. ఈ మినీ టన్నెల్ సిల్క్యారా టన్నెల్‌కు లంబంగా ఉంటుంది. విశ్వసనీయ మూలాల ప్రకారం.. ఈ టన్నెల్ 180 మీటర్ల పొడవు ఉంటుంది. నిర్మాణానికి 10 నుంచి 15 రోజులు పడుతుంది. దీనికి సంబంధించిన పనులు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# భారత రాయబారిపై దాడికి యత్నించిన ఖలీస్థానీలు..

విదేశాల్లో ముఖ్యంగా కెనడా, అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లోని ఖలీస్థానీ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత రాయబార కార్యాల యాలు,సిబ్బంది, హిందూ ఆలయాలను టార్గెట్ చేసుకున్న ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా, సిక్కు మత ప్రబోధకుడు గురు నానక్ జన్మదినం గురు పూరబ్ సందర్భంగా అమెరికాలోని భారత రాయబారి.. అక్కడ ఓ గురుద్వారాను సందర్శించారు. ఈ సమయంలో ఆయనకు ఊహించని అనుభవం ఎదురయ్యింది. అక్కడ ఖలీస్థాన్ మద్దతుదారులు ఆయనను చుట్టిముట్టి.. సంధుపై దాడికి ప్రయత్నించారు.

అమెరికాలో ఖలీస్థానీ మద్దతుదారులు మరోసారి రెచ్చిపోయారు. న్యూయార్క్ గురుద్వారా వద్ద భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధుపై దాడికి తెగబడ్డారు. గురునానక్ జయంతిని పురస్కరించుకుని లాంగ్ ఐలాండ్‌లోని హిక్స్‌విల్లే గురుద్వారాను తరంజిత్ సింగ్ సందర్శించారు. ఈ సమయంలో ఖలీస్థానీ నిరసనకారులు ఆయనను చుట్టుముట్టి భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు. కెనడాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు పథకం పన్నారని.. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. సంధు, ఖలిస్థానీ నిరసనకారుల మధ్య జరిగిన



వాగ్వాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. తాను సేవ (సేవ) కోసం గురుద్వారాను సందర్శించినట్టు నిరసనకారులకు రాయబారి చెప్పడంతో వీడియో ప్రారంభమవుతుంది. ఒక నిరసనకారుడు పంజాబీలో.. 'హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు నువ్వే బాధ్యుడివి. పన్నూన్‌ను చంపడానికి కుట్ర చేశారు' అని అరవడం వినిపిస్తోంది. అక్కడున్న మరికొందరు పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. సంధును వెంబడించిన నిరసనకారులు.. 'ఎందుకు సమాధానం చెప్పరు?' అని అడగడం వినబడుతోంది. ఖలిస్థాన్ రిఫరెండం విఫలం, గురుపత్వంత్ హత్యకు కుట్రలో భారత పాత్ర గురించి నిరాధారమైన ప్రశ్నలతో తరంజిత్ సింగ్ సంధును ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించారు. హిక్స్‌విల్లే గురుద్వారా ద్వారా వద్ద ఖలిస్థాన్ మద్దతుదారుల నిరసనలో హిమ్మత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు.

కాగా, ఈ ఘటన గురించి ప్రస్తావించకుండానే తరంజిత్ సింగ్ సంధూ.. తాను హిక్స్‌విల్లే గురుద్వారాను సందర్శించినట్టు ట్వీట్ చేయడం గమనార్హం. 'లాంగ్ ఐలాండ్‌లోని గురునానక్ దర్బార్‌లో జరుపుకున్న గురుపూరబ్ వేడుకల్లో ఆఫ్ఘనిస్థాన్ సహా స్థానిక సంగత్‌లో చేరడం సంతోషంగా ఉంది.. గురునానక్ కీర్తనలు పాడి.. నానక్ బోధించిన ఐక్యత, సమానత్వం శాశ్వతమైన సందేశం గురించి మాట్లాడారు.. వేడుకల్లో పాల్గొన్న అందరూ ఆశీర్వాదాలను కోరుకున్నారు' అని పేర్కొన్నారు.

కాగా, గత జూన్ 8న కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఖలీస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఈ హత్య జరిగిన రెండు నెలల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల పాత్ర ఉందని ఆరోపించడం ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదానికి దారితీసింది. ఈ ఆరోపణలను కొట్టిపారేసిన భారత్.. కెనడా ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. తాము దర్యాప్తును తోసిపుచ్చడం లేదని,కెనడా తన ఆరోపణలకు మద్దతు ఇచ్చే సాక్ష్యాలను అందించాలని డిమాండ్ చేసింది. ఇటీవల, అమెరికాలో సిఖ్ ఫర్ జస్టిస్ చీఫ్ గురుపత్వంత్ సింగ్ హత్య కుట్రను ఎఫ్‌బీఐ అధికారులు భగ్నం చేశారు.

# కింగ్ 100



కింగ్ అక్కినేని నాగార్జున గత మూడున్నర దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్నారు. విభిన్నమైన సినిమాలు, విభిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా తనను తాను అప్‌డేట్ చేసుకుంటూ.. న్యూ ఏజ్ ఫిలిం మేకర్స్, కొత్త కథలతో ముందుకు సాగుతూ తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్నారు. నటుడిగానే కాదు, నిర్మాతగా కూడా ఇండస్ట్రీకి సేవలు అందిస్తున్నారు. టాలీవుడ్ నాలుగు పిల్లర్స్ లో ఒకరిగా నిలిచిన నాగ్.. తన కెరీర్ లో మైలురాయి 100వ సినిమాకి చేరువయ్యారు.

నాగార్జున 100వ సినిమాని ప్రస్తుతానికి 'కింగ్ 100' పేరుతో పిలుచుకుంటున్నారు. అదే వర్కింగ్ టైటిల్ తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోలీవుడ్ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వంలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది పవర్ ఫుల్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోసిన సినిమా అని నాగార్జున గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పటి వరకూ నాగ్ చేసిన సినిమాలన్నిటికంటే ఇది ప్రత్యేకంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. కథ, ట్రీట్మెంట్, క్యారెక్టర్స్.. అన్నీ కొత్తగా ఉంటాయని, అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఈ ప్రాజెక్ట్ ఉండబోతుందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాగార్జున తాజాగా ఈ సినిమాకి సంబంధించిన అప్డేట్ అందించారు.

నాగార్జున బుధవారం శిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. సాయిబాబా సమాధిని దర్శించుకుని, గురుస్థాన్, ద్వారకామాయి ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. సాయిబాబా సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోరక్ష గడిల్కర్ నాగార్జునకి శాలువా కప్పి సాయిబాబా విగ్రహం అందజేశారు. ఆయనతో పాటుగా 'శిరిడి సాయి' నిర్మాత మహేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో తన 100వ సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిపారు.

'కింగ్ 100' సినిమాలో కథ ప్రకారం మూడు కథానాయిక పాత్రలు ఉంటాయని టాక్ వినిపిస్తోంది. అందులో సీనియర్ నటి టబు, స్వీటీ అనుష్క శెట్టి, సుస్మితా భట్ లను హీరోయిన్లుగా ఎంపిక చేశారని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అన్నపూర? స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగార్జున స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తారని సమాచారం.

# దేవుడా.. ఓ మంచి దేవుడా..

ఎన్నిసార్లు చూసిన బోర్ కొట్టని సినిమాలలో ' నువ్వు నాకు నచ్చావ్ !' ఒకటి. రెండున్నర దశాబ్దాల క్రితం రిలీజైన ఈ కామెడీ చిత్రం.. కల్ట్ క్లాసిక్ గా, ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇన్నేళ్ల తర్వాత కూడా టీవీల్లో టెలికాస్ట్ ప్రతీసారి డీసెంట్ టీఆర్పీ వస్తుందంటే.. ఈ సినిమాకి ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న కల్ట్ ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అలాంటి చిత్రాన్ని మరోసారి అత్యాధునిక హంగులతో బిగ్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ జనవరి 1న రీ-రిలీజ్ చేశారు.

విక్టరీ వెంకటేష్ హీరోగా విజయ్ భాస్కర్ దర్శకత్వంలో 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా తెరకెక్కింది. స్రవంతి రవికిషోర్ నిర్మించిన ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ కథ - మాటలు అందించారు. ఇందులో ఆర్తి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా.. ప్రకాష్ రాజ్, చంద్రమోహన్, సుహాసిని, సునీల్, బ్రహ్మానందం, ఎంఎస్ నారాయణ, ప ృథ్వీ, ఆశా షైనీ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ మార్క్ పంచ్ డైలాగులు, కామెడీ సన్నివేశాలు, కోటి పాటలు ఈ సినిమాలో హైలైట్ గా నిలిచాయి.

సినిమాలో ప్రకాష్ రాజ్ ఫ్యామిలీ అంతా కలిసి భోజనానికి కూర్చొన్న సమయంలో, దేవుడిపై వెంకటేష్ ప్రార్థన సీన్.. ఆ తర్వాత "దేవుడా ఓ మంచి దేవుడా" అంటూ ప్రకాష్ రాజ్ అమ్మపై చదివే కవిత ఎవర్ గ్రీన్ అనే చెప్పాలి. థియేటర్లలో ఈ సన్నివేశానికి ప్రేక్షకులు పగలబడి నవ్వారు. ఇప్పటికీ ఆ సీన్ గుర్తొస్తే ఎవరికైనా వెంటనే నవ్వొచ్చేస్తుంది. సినిమాలో అంతలా పేలిన ఆ ఒక్క సన్నివేశాన్ని పూర్తి చేయడానికి దర్శకుడు విజయ్ భాస్కర్ కి ఏకంగా ఐదు నెలల సమయం పట్టిందట. ఈ విషయాన్ని ఆయన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

హీరోయిన్ తండ్రి పాత్ర కోసం సీనియర్ నటుడు నాజర్ అయితే బాగుంటుందని విజయ్ భాస్కర్ భావించారట. కానీ నిర్మాత స్రవంతి రవికిషోర్ మాత్రం ప్రకాష్ రాజ్ ను తీసుకోవాలని సూచించారట. కానీ అదే సమయంలో టాలీవుడ్ లో ప్రకాష్ రాజ్ పై బ్యాన్ విధించారు. దాంతో ముందుగా ఆయన లేని సన్నివేశాలను తీయాలని నిర?యించుకున్నారట. ప్రకాష్ రాజ్ పై నిషేధం ఎత్తేసిన వెంటనే ఆయనకు సంబంధించిన సీన్స్ పూర్తి చేశారట. వెంకటేష్ ప్రార్థన చేసే డైనింగ్ టేబుల్ సన్నివేశం తీసే సమయానికి అందరి డేట్స్ ఒకేసారి దొరకలేదట. ఆర్టిస్టుల డేట్స్ దొరికితే కెమెరామెన్ వేరే సినిమాలతో బిజీగా ఉండేవారట. దీంతో అందుబాటులో ఉన్న యాక్టర్స్ తో క్లోజప్ షాట్స్ తీసుకుంటూ వచ్చి, ఐదు నెలలకి ఆ సీన్ ని పూర్తి చేశారట. "ఆ సీన్ ని ఐదుసార్లు తీశాం. మూడు షెడ్యూల్స్ లో షూట్ చేయాల్సి వచ్చింది. ఆర్తి అగర్వాల్ యూఎస్ వెళ్లిపోవాల్సి వస్తే, ముందుగా ఆమె షాట్స్ తీశాం. అప్పుడు ప్రకాష్ రాజ్ కి ఫిలిం ఛాంబర్ తో ఇష్యూ నడుస్తోంది. అది క్లియర్ అయిన తర్వాత ఆయనతో షూట్ చేశాం. సునీల్ బిజీగా ఉండటంతో, అతనికి సంబంధించిన పార్ట్ ని ఇంకోసారి చిత్రీకరించాం. వెంకటేష్ - ఎంఎస్ నారాయణ కాంబో సీన్స్ ఒకసారి చేశాం. ఇలా ఐదు సార్లు ఇద్దరు కెమెరామెన్లతో షూట్ చేశాం. ఆ ఒక్క సీన్ కి దాదాపు 5 నెలలు పట్టింది.



# రెట్టింపు వినోదం



రవితేజ హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ సంక్రాంతికి అదుతేమైన వినోదాన్ని అందించడానికి ఈ సినిమా సిద్ధంగా ఉంది. ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మ్యాసీవ్ బజ్‌ను సృష్టించాయి. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి 'వామ్మో వాయ్యో' సాంగ్‌ను ఈనెల 2న వరంగల్‌లో నిర్వహిస్తున్న గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నారు.సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ మాస్ ఎనర్జీ అదిరిపోయింది. రవితేజ, ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కలర్‌ఫుల్ అవుట్ ఫిట్స్‌లో మాస్ అండ్ స్టైలిష్‌గా డాన్స్ చేస్తూ కనిపించిన ఈ పోస్టర్ ఫర్‌ఫెక్ట్ ఫెస్టివల్ వైబ్‌ని సెట్ చేసింది. సాంగ్ ప్రోమో అదిరిపోయింది. ఫస్ట్ బీట్ నుంచే పండుగ జోష్‌ను తెరపైకి తీసుకొచ్చింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, స్వాగ్‌తో మెస్మరైజ్ చేశారు. ఆషికా రంగనాథ్, డింపుల్ గ్లామర్‌తో పాటు గ్రేస్‌ఫుల్ డాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే హుక్ స్టెప్స్, గ్రాండ్ విజువల్స్‌తో థియేటర్‌లో ఈ పాట అందర్నీ అలరించనుంది.

# మరోసారి నిరూపించారు




కేఎల్ దామోదర్ ప్రసాద్ సమర్పణలో పోతుల హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'ఈషా'. ఈ చిత్రంలో త్రిగుణ్, హెబ్బా పటేల్, అఖిల్ రాజ్, సిరి హన్మంత్, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నిర్మాత సురేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా దాముని ఫిల్మ్ ఛాంబర్ పనులు చూసుకోమని ఇటు సైడ్ పంపించాం. ఆ బాధ్యతలన్నీ కూడా దాము ఎంతో సమర్థవంతంగా చూసుకుంటున్నారు. మళ్లీ ఇలా ఆయన 'ఈషా'తో ఆడియెన్స్ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆడియెన్స్ ముందుకు తీసుకువచ్చి హిట్ చేసిన బన్నీ వాస్, నంది వంశిపాటికి కంగ్రాట్స్. నిజాయితీతో సినిమా తీస్తే హిట్ చేస్తామని ఆడియెన్స్ మరోసారి నిరూపించారు. చిన్నసినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. కంటెంట్ బాగుంటే సినిమా ఆడుతుంది. కంటెంట్ ఉన్న చిత్రాలనే ఆడియెన్స్ చూస్తారు. ఆడియెన్స్ పెట్టే డబ్బులు, వెచ్చించే సమయానికి తగ్గ కంటెంట్‌ను మనం ఇస్తున్నామా? లేదా? అన్నది చూసుకోవాలి. దాముకి హిట్ రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. 'బన్నీ వాస్, వంశీలకు దిష్టి తీయాలి. పిలిచిన వెంటనే వచ్చిన నా స్నేహితులు సురేష్, అశోక్‌లకు థ్యాంక్స్. అల్లు అరవింద్ ఇచ్చే ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ ఏడాదిలో చిన్న చిత్రాలుగా వచ్చి హిట్టు కొట్టిన వారిని పిలవాలని అనుకున్నాను. అసలు సినిమాల్లో చిన్నా, పెద్ద అన్నది లేదు. ఏది ఆడితే అది పెద్ద సినిమా.


# ఫస్ట్ లుక్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' అనే భారీ యాక్షన్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇదొక కాప్ డ్రామా. ఇందులో ప్రభాస్ ఒక పోలీసాఫీసర్ గా కనిపించనున్నారు. ఆయనకు జోడీగా త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే పూజా కార్యక్రమాలతో ఈ మూవీ ప్రారంభమైంది. ప్రభాస్ బర్త్ డే స్పెషల్ గా రిలీజ్ చేసిన 'స్పిరిట్ - వన్ బ్యాడ్ హ్యాబిట్' ప్రోమో ఆకట్టుకుంది. 2026 న్యూ ఇయర కానుకగా తాజాగా ఫస్ట్ పోస్టర్ ను విడుదల చేశారు. "ఇండియన్ సినిమా.... మీ అజానుబాహుడిని చూడు" అంటూ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఫస్ట్ పోస్టర్ ను సోషల్ మీడియాలో లాంచ్ చేశారు. ఇది వంగా మార్క్ ఫస్ట్ లుక్. ఇందులో ప్రభాస్ ఇంతకముందెన్నడూ చూడని సరికొత్త లుక్ లో సర్ప్రైజ్ చేశారు. లాంగ్ హెయిర్, గుబురు గడ్డంతో నల్ల కళ్లద్దాలు పెట్టుకొని రెబల్ గా కనిపిస్తున్నారు. నోట్లో సిగరెట్ పెట్టుకొని, ఒక చేతిలో మందు గ్లాస్ పట్టుకొని నిబడితే.. ఎదురుగ ఉన్న త్రిప్తి దిమ్రి లైటర్ వెలిగిస్తూ కనిపించింది. వైట్ ప్యాంటు వేసుకొని, షర్ట్ లేకుండా ప్రభాస్ బ్యాక్ సైడ్ లుక్ ని మాత్రమే చూపించారు. అతడి ఒంటి నిండా గాయాలు, గాయాలకు కట్టిన కట్లు చూస్తుంటే.. 'స్పిరిట్'లో ప్రభాస్ ఎంత వైల్డ్ గా ఉండబోతున్నారనేది తెలుస్తోంది. ఈ ఇంటెన్స్ పోస్టర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

కచ్చితంగా 'యానిమల్'లో రణబీర్ కపూర్ పాత్రకు మించి ప్రభాస్ క్యారక్టర్ ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే లుక్ తో బాక్సాఫీస్ ను తగలబెట్టబోతున్నారని కామెంట్స్ చేస్తున్నారు. 'స్పిరిట్' చిత్రాన్ని టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.




# ఆసక్తికర వ్యాఖ్య



విజయం సాధించి ఎదిగితే తాను వారికి దొరకనేమోననే భయంతో కొంతమంది 'రాజాసాబ్' చిత్రం ఫ్లాప్ అవ్వాలని కోరుకుంటున్నట్లుందని ప్రముఖ దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్, మాళవిక మోహనన్ ప్రధాన పాత్రల్లో మారుతి దర్శకత్వంలో, టీజీ విశ్వప్రసాద్, ఇషాన్ సక్సేనా నిర్మించిన చిత్రం 'రాజాసాబ్'. ఈ సినిమా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా మారుతి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మీరు విజయం సాధించకూడదని, ఈ సినిమాకు ఆదరణ రాకూడదని కొందరు కోరుకుంటున్నారని, వాళ్ళు ఎందుకు అలా ఆలోచిస్తున్నారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి మారుతి సమాధానమిస్తూ, తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తుండవచ్చని అన్నారు. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారని, పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకునే వాళ్లు ఉంటారని పేర్కొన్నారు.

ఈర్ష్య, అసూయ మానవ నైజమని మారుతి అన్నారు. తాను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతో వారు అలా అనుకొని ఉంటారని అన్నారు. ఇప్పుడు తాను చిన్న సినిమా ఈవెంట్లకు వెళుతున్నానని, ఒకవేళ తనకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ళకు భయం ఉండవచ్చని అన్నారు.

వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారని, కానీ తాను మాత్రం అలా ఆలోచించడం లేదని పేర్కొన్నారు. తాను భారీ విజయం సాధిస్తే కథ చెప్పడానికి వెళితే పట్టించుకోనేమోనని భావిస్తున్నారని అన్నారు. సినిమా ఫెయిల్ అయితేనే తాను వారి వైపు చూస్తానని వారు అనుకుంటున్నట్లుగా ఉందని అన్నారు. ఎప్పుడూ స్టార్ డమ్ శాశ్వతమని తాను అనుకోనని మారుతి స్పష్టం చేశారు.

# ఆసక్తికర వ్యాఖ్యలు



బాలీవుడ్ సూపర్ స్టార్ హ ృతిక్ రోషన్ తన చేతికున్న అదనపు బొటనవేలు (డబుల్ థంబ్) గురించి తాజాగా ఓ ఆసక్తికరమైన, సరదా వ్యాఖ్య చేశారు. తన చేతులతో పరొక్ట్ 'హార్ట్ షేప్' (లవ్ సింబల్) ఎందుకు పెట్టలేకపోతున్నారో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇది తనకు సంబంధించిన 'బిగ్ రెవలేషన్' (పెద్ద విషయం బయటపెట్టడం) అంటూ చమత్కరించారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో హ ృతిక్ తన గర్ల్ ఫ్రెండ్ సబా ఆజాద్‌తో కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు. ఇందులో వారిద్దరి నీడలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన రాస్తూ.. "హ్యాపీ షాడోస్ మాతో పాటు డ్యాన్స్ చేస్తున్నాయి. 2025 చాలా సంతోషంగా ముగుస్తోంది. నా అభిమానులందరికీ ప్రేమను పంచుతున్నా. రాబోయే కొత్త సంవత్సరాన్ని మీకే అంకితం చేస్తున్నా" అని పేర్కొన్నారు. ఇదే పోస్టులో చివరగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రస్తావించారు. "నా చేతులతో హార్ట్ సింబల్ సరిగ్గా పెట్టలేకపోవడం అనేది.. నాకు ఒకే చేతికి రెండు బొటనవేళ్లు (డబుల్ థంబ్) ఉండడం వల్ల నేను చేయలేని రెండో పని మాత్రమే" అంటూ ఫన్నీగా రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, గత కొన్ని వారాలుగా హ ృతిక్ రోషన్ తన కజిన్ వివాహ వేడుకల్లో సందడి చేస్తున్నారు. సబా ఆజాద్, తన ఇద్దరు కుమారులు హ ృహాన్, హ ృదాన్‌లతో కలిసి ఆయన పెళ్లిలో పాల్గొన్నారు. అక్కడి సంగీత్ వేడుకలో తన కొడుకులతో కలిసి 'ఓ హెూ హెూ హెూ' పాటకు హ ృతిక్ వేసిన డ్యాన్స్ వీడియో విపరీతంగా ఆకట్టుకుంది. ఈ వీడియోను చూసిన హ ృతిక్ తల్లి పింకీ రోషన్.. తన కొడుకు, మనవళ్లు కలిసి డ్యాన్స్ చేయడం చూసి చాలా ఆనందంగా ఉందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. పిల్లలను సంస్కారవంతంగా పెంచారంటూ వారి తల్లి సుసాన్‌ను కూడా ఆమె ప్రశంసించారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.